## Missamma - by Neelakantha M

Back

| | |
|---|---|
| Year Released | : 2003 |
| Language | : Telugu |
| Actors | : Bhoomika, Laya, Shivaji |
| Director | : Neelakantha M |
| Music Director | : Vandemataram Srinivas |
| Reviewer | : Vishnu |

"Show" చిత్రం తో ఉత్తమ స్క్రీన్ ప్లే రచయిత గా జాతీయ అవార్డ్ గెలుచుకున్న దర్శకుడు నీలకంఠ మతిప్రయత్నం ఈ "మిస్సమ్మ", మిస్ కాకూడని సినిమా. పాత మిస్సమ్మ లాంటి క్లాసిక్ కాకపోయినా, ఈ మధ్య విడుదలయిన చిన్న-పెద్ద సినిమాలలో లేని చక్కటి స్క్రీన్ ప్లే, డైలాగ్, నేరేషన్ ఈ సినిమా లో వున్నాయి.



తొలి చిత్రం లో మాదిరిగానే ఈ చిత్రం లో కూడా తన స్క్రీన్ ప్లే టాలెంట్ ని చూపించారు నీలకంఠ. దీనికి లయ, భూమిక, శివాజి ల చక్కని నటన తోడయి సినిమా ఆద్యంతం రక్తి కట్టింది.

తెలుగు లో ఇంటరెస్టింగ్ ప్లాట్ తో సినిమాలు రావడమనేది చాలా అరుదు! ఈ సినిమా లో ప్లోట్ కొత్తది కాకపోయినా దానిని దర్శకుడు మలచిన విధానం బాగుంది.

కథలోకి వస్తే, భూమిక ఒక పెద్ద ఇండస్ట్రియల్ ఎంపైర్ కి చైర్మన్. తన దగ్గర పనిచేసే తెలివైన వుద్యోగులకి కి GM పోస్ట్ ఆశ చూపి వాళ్ళతో ఆటలు ఆడటం ఆమెకి సరదా. ఆ వలలో ఒక ఎకౌంటెంట్ (శివాజి) చిక్కుకుంటాడు. అతనికి నానా రకాల టెస్ట్ లు పెట్టి ఆఖరికి అతనిని పెళ్ళి చేసుకోదలచుకున్నానని చెపుతుంది భూమిక. అతనికి ఆల్రెడీ భార్య (లయ) వుందని తెలిసి ప్రశాంతం గా సాగిపోతున్న అతని కుటుంబం లో కలతలు రేపుతుంది. భూమిక తన లక్ష్యం సాధించగలిగిందా లేదా? ఆమె ఒక psycho లాగ ప్రవర్తించడానికి కారణం ఏమిటి? అనేది నేను చెప్పడం కంటే సినిమా చూసి తెలుసుకోవడం బెటర్!

టైటిల్ రోల్ భూమిక దే అయినా, ఈ సినిమా లో అందరికంటే ఎక్కువగా ఆకట్టుకునేది లయ. చక్కటి తెలుగు ఉచ్చారణ తో, ట్రడీషనల్ హౌస్ వైఫ్ పాత్ర లో చాలా చక్కగా నటిచింది. ఇంత టాలెంట్ వున్న లయ కి ఇంతవరకూ సరైన బ్రేక్ రాకపోవడం ఏమిటో!

భూమిక ఒక వియర్డ్ రోల్ లో తనదైన style లో నటించింది. సవితా రెడ్డి డబ్బింగ్ తనకి చక్కగా సూట్ అయ్యింది. అఫ్ కోర్స్, సవితా రెడ్డి డబ్బింగ్ అంటే ఉచ్చారణ దోషాలు మామూలే అనుకోండి. శివాజి చాలా చోట్ల రాజేంద్ర ప్రసాద్ ని ఇమిటేట్ చేసినట్టు అనిపిస్తారు. అతని నటన కూడా చక్కగా వుంది. కానీ అతని పాత్ర ని సరిగా మౌల్డ్ చేయలేదు దర్శకుడు. సినిమా పూర్తిగా ఈ ముగ్గురి చుట్టూ తిరుగుతుంది. మిగతా పాత్రల కి పెద్దగా నటించే స్కోప్ లేదు, అయినా నటీనటులంతా (అన్షు, శరత్ బాబు etc) పాత్రోచితం గా నటించారు. భరణి కామెడీ పరవాలేదు.

వందేమాతరం మ్యూజిక్ ఒక మోస్తరు గా వుంది. సినిమాకి ఏమాత్రం హెల్ప్ అవ్వలేదు. రీ-రికోర్డింగ్ కొన్ని చోట్ల మరీ లౌడ్ గా వుంది. రెండవ భాగం లో పాటలు ఎడిట్ చేసి వుంటే బాగుండేది. ఇలాంటి ప్లాట్స్ కి రీ-రికార్డింగ్ బాగా చేయగలిగిన ఇళయ రాజా, కీరవాణి లాంటి వారయితే చక్కగా సూట్ అయ్యేవారు. నీలకంఠ రాసిన డైలాగులు ఎటువంటి cliches లేకుండా, షార్ట్ & స్వీట్ గా వున్నాయి.

కొన్ని చిన్న చిన్న లోపాలు వున్నా, మొత్తం మీద ఒక మంచి ప్రయత్నం ఈ మిస్సమ్మ. వెరైటీ కోరుకునే వాళ్ళకి ఈ చిత్రం తప్పక నచ్చుతుంది.